



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 319 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | మంగళవారం 21 జూలై 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :319 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | TUE 21 JULY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







## ఉక్రెయిన్‌లో కార్గో నౌకపై దాడి..

## నలుగురు భారతీయులతో సహా పలువురు మృతి

- ఉక్రెయిన్‌లోని ఒడెస్సా సమీపంలో పౌర నౌకపై క్షిపణి దాడి
- ధాన్యం లోడుతో వెళుతున్న పౌర కార్గో నౌక లక్ష్యంగా దాడి
- దాడిలో మరో భారతీయుడికి తీవ్ర గాయాలు

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్‌లోని ఒడెస్సా నౌకాశ్రయం సమీపంలో పెను విషాదం చోటుచేసుకుంది. ధాన్యంతో వెళుతున్న ఒక పౌర కార్గో నౌకపై క్షిపణి దాడి చేయడంతో, నలుగురు భారతీయులతో సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. నల్ల సముద్రంలో పౌర నౌకల భద్రతకు పొంచి ఉన్న ముప్పును ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. కాగా, ఈ క్షిపణి దాడి చేసింది రష్యానే అని ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. టర్కీకి చెందిన, గినియా-బిస్సావ్ పతాకంతో ప్రయాణిస్తున్న 'గోల్డెన్ లియో' అనే బల్క్ క్యారియర్ నౌక, జూలై 19న ఒడెస్సా పోర్టు నుంచి బయలుదేరిన

- మిగతా 2లో

## కొండపనేని టౌన్‌షిప్ పార్కులో మంత్రి నారా లోకేశ్ ముఖాముఖి...

- మంగళగిరిలో తల్లికి వందనం లబ్ధిదారులతో మంత్రి లోకేశ్ భేటీ
- పథకం అమలు, ఆర్థిక సాయం వినియోగంపై ఆరా
- విద్యార్థుల తల్లుల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ
- కొండపనేని టౌన్‌షిప్ పార్కులో ముఖాముఖి కార్యక్రమం

- మిగతా 2లో



## తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపు.. నూతన వాహనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

- రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలతో సేవలు అందించనున్న ప్రభుత్వం
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలకు ఉచిత, సురక్షిత రవాణా
- జీపీఎస్, ఏసీ, సీట్ బెల్టుల వంటి ఆధునిక సౌకర్యాలతో వాహనాల రూపకల్పన
- ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం చేకూరనున్న అంచనా

2లో





## సీజేపీ ఆందోళనతో దద్దరిల్లిన దేశ రాజధాని

- సీజేపీ కార్యకర్తలపైకి టియర్ గ్యాస్.. ఢిల్లీలో ఉద్రిక్తత.. పార్లమెంట్ గేట్లు బంద్!
- నీట్ అంశంపై సీజేపీ 'చలో సంసద్' పిలుపు
- పార్లమెంట్ వైపు ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
- టియర్ గ్యాస్, లాఠీచార్జ్‌తో ఉద్రిక్తత
- ఢిల్లీలో ఇంటర్నెట్ సేవల నిలిపివేత
- అభిజీత్ దీప్కే నిరాహార దీక్ష విరమణ

- మిగతా 2లో

## భారతదేశ చరిత్రలోనే అత్యంత యువత వ్యతిరేక ప్రధాని మోడీనే



పెన్ పవర్ డెస్క్: ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే యువత అత్యంత వ్యతిరేక ప్రధాని మోడీనే అని అభివర్ణించారు. పరీక్షలు నిర్వహించడంలో దారుణంగా విఫలమైన విద్యాశాఖ మంత్రిని కనీసం రాజీనామా చేయమని కోరలేని అసమర్థ ప్రధాని మోడీ అని విమర్శించారు. నీట్ పేపర్ 2026 లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- మిగతా 2లో



## హైదరాబాద్ కోర్టు కీలక తీర్పు:

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**పెన్ పవర్ డెస్క్:**మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో హైదరాబాద్ 12వ అదనపు సెషన్స్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రేమ పేరుతో నమ్మించి ఒక నిరుపేద మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం

- మిగతా 2లో

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

- నీట్ వివాదంపై కేంద్రమంత్రి నడ్డాతో భేటీ
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ... నిరసనకారులపై లాఠీఛార్జ్
- సమస్యను అంతర్గతంగా చర్చిస్తానని నడ్డా హామీ
- డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టీకరణ

- మిగతా 2లో



## విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు...

## ఉభయసభలు వాయిదా



- నీట్ లీక్‌పై విపక్షాల నిరసనలతో ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- తీవ్ర గందరగోళం నడుమ ఉభయ సభలు రోజంతటికి వాయిదా
- నీట్ అంశాన్ని ప్రస్తావించకుండా మాట్లాడిన ప్రధాని మోదీ
- విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ పార్లమెంట్ వద్ద ఆందోళనలు
- ఆగస్టు 13 వరకు 19 రోజుల పాటు కొనసాగనున్న సమావేశాలు

2లో



## అయోధ్య టెంపుల్ విరాళాల చోరీ సాధారణ నేరమే..

## రాజకీయం చేయొద్దు

- అయోధ్య విరాళాల దొంగతనం కేసును రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు
- ఇది కేవలం నేరానికి సంబంధించిన సాధారణ కేసు అన్న ధర్మాసనం
- సీబీఐ విచారణ కోరుతూ దాఖలైన పిటిషన్లపై కోర్టు విచారణ
- యూపీ పోలీసుల దర్యాప్తుపై నివేదికను పరిశీలించిన సర్వోన్నత న్యాయస్థానం

- మిగతా 2లో

# ఎడిటర్ వ్యూ

## కొండపనేని టౌన్‌షిప్ పార్కులో మంత్రి నారా లోకేశ్ ముఖాముఖి...

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం అమలు తీరును తెలుసుకునేందుకు విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ లబ్ధిదారులతో నేరుగా సమావేశమయ్యారు. తన నియోజకవర్గమైన మంగళగిరిలోని బైపాస్ రోడ్డులో ఉన్న కొండపనేని టౌన్‌షిప్ పార్కులో విద్యార్థుల తల్లులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పిల్లల చదువులకు ఏ విధంగా ఉపయోగపడుతోందో మంత్రి లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. పథకం అమలులో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునేందుకు లబ్ధిదారులతో ఆయన స్వయంగా మాట్లాడారు.అదే సమయంలో, ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తల్లుల నుంచి పలు సలహాలు, సూచనలను మంత్రి లోకేశ్ స్వీకరించారు. లబ్ధిదారులు చెప్పిన విషయాలను ఆయన ఓపికగా వింటూ, వాటిని పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయి అభిప్రాయాలతో పథకాన్ని మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగినట్లు తెలుస్తోంది.

## తల్లీ-బిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపు.. నూతన వాహనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో మాతా--శిశు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం, 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు సురక్షితమైన, నాణ్యమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు సిద్ధం చేసిన 500 నూతన వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు.

ఈ సందర్భంగా వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, ప్రయాణికులకు కల్పించిన సౌకర్యాలను సీఎం క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా తల్లీబిడ్డల అవసరాలకు అనుగుణంగా వాహనాల్లో చేసిన మార్పులను అధికారులు ఆయనకు వివరించారు. ఈ సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేలా వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను పరిశీలించి, వాటికి ఆమోదం తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలను, వారి నవజాత శిశువులను, సహాయకులను ఉచితంగా, క్షేమంగా వారి ఇళ్లకు చేర్చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. దీంతో పాటు, అధిక రక్తహీనతతో బాధపడే గర్భిణులు, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణులను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు తీసుకురావడానికి కూడా ఈ వాహనాలను వినియోగించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 500 ఞఖఎ/వీఖఎ వాహనాల ద్వారా అందించే ఈ సేవలతో ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలు లబ్ధి పొందనున్నారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.ఈ కొత్త వాహనాల్లో ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేశారు. వెనుక సీట్లలో సైతం సీటు బెల్టులు, బాలింతలు సులభంగా ఎక్కి దిగేందుకు వీలుగా ఫుట్‌రెస్ట్, ఎయిర్ కండిషనింగ్ (ఏసీ), ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక పరికరాలు వంటివి ఏర్పాటు చేశారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానించడం ద్వారా వాటి కదలికలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించనున్నారు. వాహనాలపై అధికారిక స్టిక్కరింగ్ పూర్తి చేసి, త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీజేపీ ఆందోళనతో దద్దరిల్లిన దేశ రాజధాని

కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన చలో సంసద్ నిరసన ర్యాలీ మరింత ఉద్రిక్తంగా మారింది. ఉదయమే నిరసనకారులను జంతర్ మంతర్ వద్ద నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాళ్లు ముందుకు సాగారు. పలు అంచెల్లో ఏర్పాటు చేసిన భద్రతను దాటుకొని మరీ దాదాపు పార్లమెంటు సమీపంలోకి చేరుకున్నారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించాల్సి వచ్చింది. లాఠీఛార్జ్ కూడా చేశారు.ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొని తోపులాట జరిగింది. దీంతో పలువురు నిరసనకారులతో పాటు పోలీసులకూ గాయాలయ్యాయి. ఇదంతా పార్లమెంటుకు 200 మీటర్ల దూరంలోనే జరిగింది. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రధాన ద్వారాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కొన్ని గేట్లను మూసివేశారు.ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేశారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు తమ కార్యకర్తలు ప్రశాంతంగా ఉండాలని సీజేపీ పిలుపునిచ్చింది. శాంతియుత పోరాటంతోనే లక్ష్యాన్ని సాధిస్తామని సోషల్ మీడియాలో పేర్కొంది.ఈ ఆందోళనకు ముందు పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నిరాహార దీక్ష చేపట్టారు. అయితే ఆత్మహత్య చేసుకున్న ఓ నీట్ విద్యార్థిని తండ్రి విజ్ఞప్తి మేరకు దీక్ష విరమించినట్లు సీజేపీ తెలిపింది. పార్లమెంట్ ర్యాలీకి నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని ఆయనను ఒప్పించడంతో దీక్ష ముగిసిందని పార్టీ వెల్లడించింది.జంతర్‌మంతర్ వద్ద మరో వివాదం కూడా చెలరేగింది. ఎలాంటి అత్యవసర పరిస్థితి లేకపోయినా ఒక అంబులెన్స్‌ను నిరసన ప్రాంగణంలోకి పంపారని సీజేపీ ఆరోపించింది. దాంతో తొక్కిసలాట జరిగే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనను భంగం కలిగించేందుకే ఇలా చేశారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది.

## విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు... ఉభయసభలు వాయిదా

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. నీట్-యూజీ పేపర్ లీక్ కుంభకోణంపై తక్షణమే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో, తొలిరోజే ఉభయ సభలు రోజంతటికీ వాయిదా పడ్డాయి. ఈ సమావేశాలు ఆగస్టు 13 వరకు జరగనుండగా, మొత్తం 19 పనిదినాలు ఉన్నాయి.ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా దివంగత సభ్యులకు నివాళులర్పించి, సభ గౌరవాన్ని కాపాడాలని సభ్యులను కోరారు. కానీ, ప్రతిపక్ష సభ్యులు నీట్ వివాదం, విద్యార్థుల ఆత్మహత్యలపై నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో స్పీకర్ మొదట సభను మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత కూడా గందరగోళం కొనసాగడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే తరహా దృశ్యాలు కనిపించాయి.సమావేశాలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడుతూ.. స్క్రైరూట్ రాకెట్ ప్రయోగం, హైడ్రోజన్ రైలు వంటి విజయాలను ప్రస్తావిస్తూ దేశ యువతను ప్రశంసించారు. అయితే, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన నీట్ వివాదంపై ఆయన ఏమీ మాట్లాడలేదు.మరోవైపు, నీట్ లీక్‌లకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ (కాక్‌రోచ్ జనతా పార్టీ) ఆధ్వర్యంలో జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు ర్యాలీ చేపట్టారు. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ పరిసరాల్లో ఢిల్లీ పోలీసులు, ఆర్ఏఎఫ్ బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు విధించారు. ఈ సమావేశాల్లో హోం మంత్రి అమిత్ షా 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు'ను ప్రవేశపెట్టనున్నారు.

## హైదరాబాద్ కోర్టు కీలక తీర్పు: పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- మొదటి పేజి తరువాయి

కఠిన శిక్ష విధించింది.

పోక్సో చట్టం కింద నమోదైన ఈ కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో పాటు రూ. 10 వేల జరిమానా కూడా విధించింది. ఒకవేళ ఈ జరిమానా చెల్లించకపోతే, నిందితుడు మరో 6 నెలల పాటు అదనంగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. 2021లో కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘోరం వెలుగుచూసింది. బాలికపై లైంగిక దాడి జరిగినట్లు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. అత్యంత వేగంగా దర్యాప్తు పూర్తి చేశారు. నిందితుడిపై ఉన్న అభియోగాలను రుజువు చేసేందుకు పక్కా సాంకేతిక ఆధారాలను కోర్టుకు సమర్పించారు.పోలీసులు సమర్పించిన టిష్టమైన ఆధారాలను పరిశీలించిన గౌరవ న్యాయస్థానం.. నిందితుడిని దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన జైలు శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి న్యాయం జరిగేలా పక్కా ఆధారాలతో నిందితుడికి శిక్ష పడేలా చేసిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు ..!







- అయ్యవారి బాగోతాలు -3
- వేగేశ్వరపురం టు భీమడోలు..
- భీమడోలు రిజిస్ట్రార్ ఆఫీసులో ప్రైవేట్ మహిళ పెత్తనం..
- రికార్డు రూమ్ తాళాలు ఆమె చేతిలోనే ఎందుకు?

**వేగేశ్వరపురం నుంచి భీమడోలు వరకు సదరు సబ్ రిజిస్ట్రార్ అవినీతి ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. సామాన్యులను పీడించడంలో, ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ రికార్డులను అప్పగించడంలో ఈ 'అయ్యగారి' రూటే సెపరేటు అంటూ బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలో విధులు నిర్వహించి, ప్రస్తుతం భీమడోలులో తిష్టవేసిన సదరు అధికారి వాసిరెడ్డి రాఘవేంద్ర ప్రసాద్ బదిలీ వార్తతో పాత పాపాలు మళ్లీ పండాయి. ఆయన ఎక్కడ పనిచేస్తే అక్కడ వివాదాలు, అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం ఇప్పుడు రిజిస్ట్రేషన్ శాఖలో హాట్ టాపిక్‌గా మారింది.**

**ఈ నేపథ్యంలో 'పెన్ పవర్' అందిస్తున్న ప్రత్యేక విశ్లేషణాత్మక కథనం... ఎపిసోడ్ 5:**

- వేగేశ్వరపురంలో సామాన్యులకు చుక్కలు చూపించిన వైనం
- భీమడోలుకు మారినా మారని సబ్ రిజిస్ట్రార్ నైజం
- ప్రభుత్వ పెద్దలకు చేరిన అధికారిక అవినీతి ఫిర్యాదులు
- బినామీల పేర్లతో హైదరాబాద్, విజయవాడల్లో అక్రమాస్తుల పర్వం
- ఆఫీసులో ప్రభుత్వ సిబ్బంది డమ్మీ.. ప్రైవేట్ మహిళే సుప్రీం!
- రికార్డు రూమ్ తాళాలు ప్రైవేట్ మహిళ చేతిలోనే ఎందుకు?
- రంగ ప్రవేశం చేసిన ప్రైవేట్ 'త్రిమూర్తులు'.. అంతా వారి ఇష్టారాజ్యం
- అప్లికేషన్ 'బరువు'ను బట్టి ముందే సిద్ధమవుతున్న 'రేట్ కార్డ్'
- ఇది ప్రభుత్వ కార్యాలయమా.. లేక ప్రైవేట్ దళారుల అడ్డానా?
- శాఖా పరమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఎడిటర్ పెన్ పవర్ ఏలూరు /భీమడోలు , జూలై 20 :

గతంలో వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ అధికారి పనిచేసిన కాలంలో రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన సామాన్య ప్రజలు నరకం చూశారు. చిన్నపాటి పనుల కోసం కూడా రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పించుకోవడం, దరఖాస్తులను అనవసరంగా పెండింగ్‌లో పెట్టడం ఆయనకు అలవాటుగా మారిందని స్థానికులు మళ్లీ గుర్తు చేసుకుంటున్నారు. భీమడోలుకు మారినా మారని నైజం స్థాన చలనం కలిగి భీమడోలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చినప్పటికీ సదరు అధికారి తన పంథాను మార్చుకోలేదు. పైగా ఇక్కడ అక్రమ వసూళ్లు, ప్రజలతో కఠిన ప్రవర్తన, రైతులను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలతో మరింతగా రెచ్చిపోయారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ పెద్దలకు చేరిన అధికారిక ఫిర్యాదులు : ఈ అధికారి వేధింపులు, అవినీతి పరాకాష్టకు చేరడంతో బాధితులు ఏకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (భూమి, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు) గారికి ఆధారాలతో సహా అధికారికంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఈ సబ్ రిజిస్ట్రార్ వ్యవహారం ఇప్పుడు సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

బినామీల పేర్లతో హైదరాబాద్, విజయవాడల్లో అక్రమాస్తులు? : ఫిర్యాదుదారులు పేర్కొన్న వివరాల ప్రకారం.. ఈ సబ్ రిజిస్ట్రార్ సామాన్య ప్రజల నుంచి, రైతుల నుంచి అక్రమంగా వసూలు చేసిన సొమ్ముతో విజయవాడ, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో తన కుటుంబ సభ్యులు, బినామీల పేరిట భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు తెలుస్తోంది. దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ వ్యక్తమవుతోంది. ఆఫీసులో ప్రభుత్వ సిబ్బంది డమ్మీ.. ప్రైవేట్ మహిళే సుప్రీం! : భీమడోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో వింత పోకడలు సాగుతున్నాయి. ప్రభుత్వ జీతాలు తీసుకునే అధికారిక సిబ్బందిని పక్కనపెట్టి, ఒక ప్రైవేట్ మహిళకు సదరు అధికారి అసాధారణ ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రిజిస్ట్రేషన్లకు వచ్చే ప్రజలు ముందుగా ఆమెనే కలవాలనే అలిఖిత నిబంధన అక్కడ నడుస్తోంది.

రికార్డు రూమ్ తాళాలు ప్రైవేట్ మహిళ చేతిలోనే ఎందుకు? : ఏళ్ల తరబడి అత్యంత భద్రంగా ఉండాల్సిన ప్రభుత్వ ల్యాండ్ రికార్డులు, విలువైన పత్రాలు ఉండే రికార్డు రూమ్ తాళాలు ఆ ప్రైవేట్ మహిళ ఆధీనంలో ఉండటం అత్యంత ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ వ్యవహారం వెనుక ఉన్న 'చిదంబర రహస్యం' ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

రంగ ప్రవేశం చేసిన ప్రైవేట్ 'త్రిమూర్తులు' : ఆఫీసులో ఆ మహిళ పెత్తనం ఒకెత్తయితే.. కార్యకలాపాలను శాసించడానికి ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు రంగంలోకి దిగారు. స్థానిక సమాచారం ప్రకారం.. "కుదిరితే శ్రీరాముడు... లేకపోతే అశోకుడు... లేదంటే రాజు..." అనే సూత్రంతో ఈ ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులే ఆఫీసులో అసలు నిర్ణయాధికారులుగా చలామణి అవుతున్నారు. అప్లికేషన్ బరువును బట్టి 'రేట్ కార్డ్' సిద్ధం : కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తు స్వభావాన్ని బట్టి ఈ ప్రైవేట్ త్రిమూర్తులే ముందుగా ఒక 'రేట్ కార్డ్' సిద్ధం చేస్తారట. ఏ అప్లికేషన్‌కు ఎంత వసూలు చేయాలి, ఎవరికి ఎంత వాటా వెళ్ళాలి అనేది దరఖాస్తు 'బరువు' (ఆస్తి విలువ)ను బట్టి ముందే ఫిక్స్ చేస్తారని నమ్మదగిన సమాచారం.

ఇది ప్రభుత్వ కార్యాలయమా.. ప్రైవేట్ అడ్డానా? : ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన ఒక ప్రభుత్వ శాఖ, కొందరు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో బందీ అయిపోవడంతో సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆఫీసుకు వస్తే ప్రభుత్వ అధికారుల కంటే ఈ ప్రైవేట్ దళారుల కాళ్లు పట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు.ఉన్నతాధికారుల పారదర్శక విచారణకై డిమాండ్ : ప్రభుత్వ రికార్డుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తూ, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన భీమడోలు సబ్ రిజిస్ట్రార్ వ్యవహారంపై జిల్లా రిజిస్ట్రార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. సమగ్ర విచారణ జరిపి, నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

**వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు పై... స్థానికులు ఇచ్చిన పిర్యాదులపై ఆ శాఖ అదికారులు ఎందుకు మౌనం గా ఉన్నారు.. ? నోట్ల కట్ల తో నోర్లు మూయించాడా...? నిజమేనా ..?**

**చదువుతూనే ఉండండి పెన్ పవర్ మరిన్ని ఆధారాలతో ఎపిసోడ్ -6 లో...**

## అయోధ్య టెంపుల్ విరాళాల చోరీ సాధారణ నేరమే.. రాజకీయం చేయొద్దు

అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి మందిర విరాళాల దారిమళ్లింపు కేసును రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు సోమవారం తీవ్రంగా హెచ్చరించింది. ఈ కేసులో సీబీఐ విచారణ జరిపించాలని, ట్రస్టు ఆర్థిక లావాదేవీలపై స్వతంత్ర ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దాఖలైన పలు పిటిషన్ల విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. "ఇది కేవలం నేరపూరిత చర్యకు సంబంధించిన ఒక సాధారణ కేసు. ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని మేము హెచ్చరిస్తున్నాము" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న దర్యాప్తు పురోగతిపై సమర్పించిన నివేదికను పరిశీలించిన తర్వాత తగిన ఆదేశాలు జారీ చేస్తామని కోర్టు పేర్కొంది.భక్తులు సమర్పించిన నగదు, బంగారం, వెండి వంటి విలువైన వస్తువులను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టులోని కొందరు వ్యక్తులు దారిమళ్లించారన్న ఆరోపణలతో ఈ వివాదం మొదలైంది. యూపీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రాథమిక విచారణ అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు కేంద్ర సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు వివరించారు. దర్యాప్తు కొనసాగుతున్నందున, మరిన్ని వివరాలను ప్రస్తుతం బహిర్గతం చేయలేమని ఆయన తెలిపారు.

ఈ కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిగేలా సిట్‌ను పునర్వ్యవస్థీకరించే అంశంపై సూచనలు తీసుకోవాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఉంటుందన్న కారణంతో ఎఫ్ఐఆర్, దర్యాప్తు నివేదికలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలన్న అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించింది. పారదర్శకత కోసం పక్కాగా రికార్డులను నిర్వహించాలని స్పష్టం చేస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.పిటిషనర్ల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ వాదనలు వినిపిస్తూ, బంగారం, వెండి వస్తువులు అదృశ్యమవుతున్నాయని, విరాళాలకు సరైన లెక్కలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ సమయంలో భక్తులకు జారీ చేసిన రసీదులను ఒక వెబ్‌సైట్‌లో ఉంచాలని, తద్వారా దాతలు తమ విరాళాలు ట్రస్ట్‌కు చేరాయో లేదో సరిచూసుకోవచ్చని ఆయన సూచించారు. అయితే, ఈ ప్రతిపాదనను ప్రధాన న్యాయమూర్తి తోసిపుచ్చారు.

## ఉక్రెయిన్‌లో కార్గో నౌకపై దాడి.. నలుగురు భారతీయులతో సహా పలువురు మృతి

- మొదటి పేజి తరువాయి

కొద్దిసేపటికే ఈ దాడికి గురైంది. ప్రమాద సమయంలో నౌకలో మొత్తం 17 మంది సిబ్బంది ఉన్నారు. సహాయక బృందాలు కొందరిని రక్షించి ఒడెస్సాలోని ఆసుపత్రికి తరలించాయి. ఈ ఘటనలో ఉక్రెయిన్ పైలట్‌తో పాటు మరికొందరు మరణించినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ నౌకలో మొత్తం ఐదుగురు భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. వారిలో నలుగురు దుర్మరణం పాలవ్వగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తోంది. "ఉక్రెయిన్‌లోని తాజా పరిస్థితులను తమ బృందం నిశితంగా పర్యవేక్షిస్తోందని, బాధితులకు అండగా నిలిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని విదేశాంగ శాఖ పేర్కొంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వ్యక్తి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది.ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. "వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక పౌర సిబ్బంది ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం, నౌకాయానం మరియు వాణిజ్య స్వేచ్ఛకు ఆటంకం కలిగించడం అత్యంత విచారకరం. ఇలాంటి దాడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కావు" అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

## భారతదేశ చరిత్రలోనే అత్యంత యువత వ్యతిరేక ప్రధాని మోడీనే

- మొదటి పేజి తరువాయి

చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం (జులై 20) కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన పార్లమెంట్ మార్చ్ సందర్భంగా నిరసనకారులపై కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై రాహుల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా ఆందోళన తెలుపుతున్న నిరసనకారులపై లాఠీచార్జ్, టియర్ ప్రయోగం చేయడాన్ని ఉద్దేశిస్తూ మోడీ సర్కార్?పై ఆయన ధ్వజమెత్తారు.

బీజేపీ ప్రభుత్వ హయాంలో 152 ప్రశ్నపత్రాల లీక్ కాగా.. 7.5 కోట్ల మంది విద్యార్థులు బాధితులయ్యారని అన్నారు. ఇప్పటి వరకు ఒక్క దోషికి కూడా శిక్ష పడలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కానీ కష్టపడి చదివిన యువతకు మాత్రం శిక్ష పడిందని మండిపడ్డారు. పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలోని లోపాలపై ప్రశ్నించిన యువతపై లాఠీ దెబ్బలు, నిర్బంధాలు విధించారని నిప్పులు చెరిగారు.

ప్రశ్నపత్రాలను లీక్ చేసిన నేరగాళ్లు స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారు. కానీ సమస్యలు లేవనెత్తిన విద్యార్థులను ఈడ్చుకెళ్లి దారుణంగా కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ పేపర్ లీకులతో యువత జీవితాన్ని నాశనం చేయడమే కాకుండా.. తిరిగి వారిపైనే దాడి చేస్తోందని తూర్పారబట్టారు.

**సీజేపీ చలో పార్లమెంట్:**

నీట్ 2026 పేపర్ లీక్, విద్యా వ్యవస్థలోని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జులై 20న చలో పార్లమెంట్ కార్యక్రమానికి క్రాకోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చింది. సీజేపీ పిలుపు మేరకు యువత పెద్ద ఎత్తున ఢిల్లీ చేరుకుని చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీజేపీ పార్లమెంట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అనుమతి లేదని సీజేపీ మద్దతుదారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, సీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో సీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులపై పోలీసులు విచక్షణరహితంగా లాఠీచార్జ్ చేశారు. అయినప్పటికీ యువత వెనక్కి తగ్గకుండా నిరసన కార్యక్రమాన్ని కొనసాగించింది.

సీజేపీ మద్దతుదారులు పార్లమెంట్ లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు పార్లమెంట్ గేట్స్ క్లోజ్ చేసి సీజేపీ సపోర్టర్స్ ను అదుపులోకి తీసుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పార్లమెంట్ బయట ఫైర్ బ్రిగేడ్లతో భారీగా పోలీసులను మోహరించారు. పార్లమెంట్ బయట సీజేపీ.. లోపల ప్రతిపక్షాల నిరసనలతో సోమవారం (జులై 20) దేశ రాజధాని ఢిల్లీ దద్దరిల్లింది.

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు.సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

# యడవల్లి బిసి హాస్టల్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొండయ్య సస్పెండ్

**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

యడవల్లి బిసి బాయ్స్ హాస్టల్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొండయ్య ను సస్పెండ్ చేస్తూ జిల్లాకలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమేరకు కొండయ్య ను విధుల నుండి విడుదల చేసి అనుమలవీడు వార్డెన్ ను ఇన్చార్జిగా నియమించారు. వివరాల్లోకి వెళితే యడవల్లి వార్డెన్ ఉన్న కొండయ్య కు గిద్దలూరు , కోమరోలు హాస్టల్స్ ఇన్చార్జిగా ఉన్నాయి. అయితే గిద్దలూరు బిసి బాయ్స్ హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించటం అక్కడి విద్యార్థుల కు నాణ్యమైన మెనూ ప్రకారం భోజనం అందించక పోవటంతో వసతి గృహం లోని విద్యార్థులు రొడెక్కారు ఈవిషయం వార్త పత్రికల్లో వార్త కథనాలు వచ్చాయి. ఆమేరకు సహాయ బిసి సంక్షేమాధికారి సోమిలి బాయ్ హాస్టల్ ను తనికీ చేశారు. ఆతరువాత జిల్లా బిసి సంక్షేమాధికారి నిర్మలా జ్యోతి కూడా తనిఖీ చేయగా వసతి గృహాలోని పిల్లలు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఆమేరకు నివేదకను జిల్లా కలెక్టర్ కు సమర్పించటంతో జిల్లా కలెక్టర్ విజయ సునీత సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గిద్దలూరు బిసి బాయ్స్ హాస్టల్ కు ఆల్లినగరం వార్డెన్ సంగతాల శ్రీనివాసులు, కోమరోలు బిసి బాయ్స్ హాస్టల్ కు అదే చోటి బిసి బాలిక హాస్టల్ వార్డెన్ రోజాకు యడవల్లికి అనుమలవీడు వార్డెన్ మురళిని నియమించారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# దృఢ సంకల్పమే అద్భుత విజయాలకు పునాది

- జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు
- పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా నెంబర్ 1 స్థానం రావాలి - ఎమ్మెల్యే దామచర్ల
- ఘనంగా షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్











**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

అద్భుత విజయాలు అందుకోవటానికి దృఢ సంకల్పమే బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ విధమైన అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. 2025 - 26 పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ' షైనింగ్ స్టార్స్ ' అవార్డుల ప్రదాన కార్యక్రమం సోమవారం ఒంగోలు జిజిహెచ్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పదవ తరగతి పరీక్షలలో వివిధ యాజమాన్యాలలోని 191 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపి ' షైనింగ్ స్టార్స్ ' అవార్డులకు ఎంపికైనట్లు డీఈవో సివి రేణుక వివరించారు. ప్రతి మండలం నుంచి ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసామని, వీరిలో ఓసి ఇద్దరు, బిసి ఇద్దరు, ఒక ఎస్సీ, ఒక ఎస్టి విద్యార్థిని లబ్ధిదారులుగా చేసామన్నారు. ఆర్ఐఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్లో ప్రతి గ్రూపు నుంచి ఐదుగురిని ఎంపిక చేశామని, వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ వర్గాల నుంచి ఒక్కొక్కరిని లబ్ధిదారులుగా చేసామన్నారు. ' షైనింగ్ స్టార్స్ ' కు ఈ సందర్భంగా ఒక్కొక్కరికి 20వేల రూపాయల నగదు ప్రోత్సాహకం, మెడల్, ప్రశంసాపత్రాన్ని అతిథులు అందించి అభినందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి లోకేష్ ఉత్తమ విధానాలను ప్రవేశపెట్టి, వాటి అమలు నిరంతరం పర్యవేక్షించడం వలన విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 46 లక్షల రూపాయలను షైనింగ్ స్టార్స్ ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందించిందన్నారు. తన చిన్నతనంలో ఇలాంటి ప్రోత్సాహకాలు లేవని కలెక్టర్ చెప్పారు. చిన్నతనంలో తాను కూడా కష్టాలు ఎదుర్కొన్నానని, విద్య విలువను గుర్తెరిగి చదువుకోవటం వలనే ఉన్నత స్థానానికి చేరుకున్నానని వివరించారు. ప్రస్తుతం విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ఉన్నత విద్యావంతులైన లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఉన్నారని, విద్యార్థులకు భద్రత, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, ఉత్తమ విద్యపై దృష్టి సారించారని వివరించారు. మార్కాపురంలో ఫుడ్ పాయిజన్ వలన విద్యార్థులు కొంత అనారోగ్యానికి గురైనప్పుడు ' మా బిడ్డలకు ఏమైంది..? ' అని నేరుగా మంత్రి లోకేష్ ఆరా తీయడమే దీనికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం అందించిన ఈ ప్రోత్సాహకాన్ని విజయవంతమైన కెరియర్ కు తొలిమెట్టుగా మలచుకోవాలని సూచించారు. కుటుంబానికీ, రాష్ట్రానికీ మంచి పేరు తెచ్చేవారిగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో గత ఏడాది నాలుగో స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లా ఈ ఏడాది మొదటి స్థానానికి వచ్చేలా మరింత ఉత్సాహంతో పనిచేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ ఏడాది బడ్జెట్లో 35 వేల కోట్ల రూపాయలను కేటాయించడమే విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని తెలియ చేస్తున్నట్లు చెప్పారు. సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టులో నాణ్యమైన దుస్తులు, పుస్తకాలు, బూట్లు అందించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతూ, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం ద్వారా ప్రతిబిడ్డ చదువుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్ గా మార్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో అధిక సంఖ్యలో టీచర్లను భర్తీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబే అని ఆయన అన్నారు. ఉద్యోగాలు చేసేవారిగా కాకుండా ఇతరులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కందుకూరులోని తమ ప్రకాశం ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలో చేరే షైనింగ్ స్టార్స్ విద్యార్థులకు హాస్టల్ వసతి ఉచితంగా కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా విద్యే కీలకమన్నారు. అందుకే విద్యారంగానికి రాష్ట్రప్రభుత్వం పెద్ద పేట వేస్తున్నట్లు చెప్పారు. కేవలం మార్కుల పైనే కాకుండా విద్యార్థుల సమగ్ర ఎదుగుదలపై దృష్టి పెట్టిందన్నారు. వాటి ఫలితాలు స్పష్టంగా మన కళ్ల ఎదుటే ఉన్నాయని ' షైనింగ్ స్టార్స్ ' ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దామచర్ల సత్య మాట్లాడుతూ సవాళ్లను అధిగమించి సత్ఫలితాలు సాధించడంలో మంత్రి లోకేష్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కీలకమైన విద్యాశాఖను తీసుకుని సంస్కరిస్తున్న తీరు, సాధిస్తున్న ఫలితాలే దీనికి నిదర్శనం అన్నారు. పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరగటం, కొన్నిచోట్ల ' నో అడ్మిషన్ ' బోర్డు పెట్టడం గొప్ప పరిణామం అన్నారు. మంత్రి లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణల వలన డ్రాపౌట్స్ తగ్గి, ' నో అడ్మిషన్స్ ' పెరిగాయన్నారు. సుచిత్ర మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం అందుకుంటున్న ఈ ప్రోత్సాహకం, భవిష్యత్తు విజయాలకు తొలి అడుగు కావాలని ఆకాంక్షించారు. కాగా, ప్రభుత్వ సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గ నిర్దేశం ద్వారా ఈ విజయాలను పొందగలిగామని పలువురు ' షైనింగ్ స్టార్స్ ' తమ అనుభవాలను ఈ వేడుకలో పంచుకున్నారు. ఈ వేడుక ప్రారంభంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ' షైనింగ్ స్టార్స్ ' తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశం





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

సమస్యల పరిష్కారం కోసం ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రకాశం భవనంలో ఎస్సీ, ఎస్టీల కోసం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ పివి రమణ, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావులతో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో నాణ్యత అత్యంత ముఖ్యమన్నారు. బలహీన వర్గాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకోనని చెప్పారు. రెవెన్యూ యేతర సమస్యలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేకంగా విచారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ప్రజల నుంచి ప్రభుత్వం క్యూఆర్ కోడ్ ద్వారానూ, ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారానూ అభిప్రాయం సేకరిస్తున్నందున ప్రజలతో వ్యవహరించే విధానం, సమస్యలను పరిష్కరిస్తున్న పద్ధతి సక్రమంగా ఉండాలన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని గుర్తెరిగి అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులందరూ ప్రతిరోజు ముందుగా ఆన్లైన్లో గ్రీవెన్స్ అర్జీల స్టేటస్ గమనించాలని కలెక్టర్ చెప్పారు. సాంకేతిక కారణాల వలన పరిష్కరించలేని సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చినుకు రాలితే రోడ్డు అంత చిత్తడే

## ముండ్లపాడు లో గిద్దలూరు-బద్వేలు రోడ్డు చెరువు లా...





**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

ఏపాటి చినుకురాలినా ముండ్లపాడు గ్రామంలో గిద్దలూరు - బద్వేలు రోడ్డు ఒ చేరువులకనిపిస్తూ వాహన చోదకులను ఇబ్బందులు కలుగజేస్తుంది . అయిన ఆర్ అండ్ బి అధికారులకు ఏమాత్రం పట్టటం లేదని ప్రజలు విమర్శలు గుప్పిసున్నారు. ఈమార్గం గుండా నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి . ఇంత రద్దీ రోడ్డు కు ఇరువైపులా సైడ్ కాలువలు లేక పోవడం గ్రామస్తులు తమ ఇండ్లముందు ఎత్తుగా మట్టి తొలుకోవటం వల్ల రోడ్డు కాలువగా మారిపోయింది. ఏపాటివర్షం వచ్చినా రోడ్డు పై నీరు నిలిచిపోయి వాహన చోదకులను ఇబ్బందులు కలిపిస్తుంది .ఇదే నీరు మురికిగా మారి దోమల ఉత్పత్తికి ఆలవాలంగా మారుతుంది. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పదించి రోడ్డు పై నీరు నిలువకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన మొబైల్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 20**

మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన గోను శ్రీనివాసరెడ్డి కనిగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన మొబైల్ షాప్ ను సోమవారం కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన షాప్ ను పరిశీలించి, వ్యాపార నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారం అభివృద్ధి చెందుతుందని సూచించారు. షాప్ యజమాని గోను శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద అన్ని ప్రముఖ కంపెనీల మొబైల్ ఫోన్లు మొబైల్ ఉపకరణాలు, వివిధ పరికరాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొం డయ్య, కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్, దొనపాటి మోహన్ రెడ్డి, దర్శి కృష్ణయ్య, చందలూరి పెద్ద కాశయ్య, కాలువ నరసయ్య, సందలూరి బాలకాశయ్య , షేక్ ఖలీల్, రావుల సూరి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మహిళా నాయకురాలి భర్తకు నివాళులు

ఎమ్మెల్యే సోదరుడు క్రిష్ణ కిశోర్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్ 18 వార్డు టీడీపీ మహిళా నాయకురాలు బొంత లక్ష్మీదేవి భర్త శ్రీనివాసులు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ ప్రముఖులు, వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలి

- ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు

- పిజి ఆర్ఎస్‌లో 90 ఫిర్యాదులు




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)' కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఫిర్యాదిదారులు హాజరయ్యారు. జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు కలిసి ఫిర్యాదిదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యలను సవివరంగా విని, సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ చట్టపరంగా త్వరితగతిన న్యాయం అందిస్తామని భరోసా కల్పించారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులతో జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారుల వివరాలు తెలియజేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ వెంకటేశ్వరరావు, గుడ్లూరు సీఐ రమేష్, అద్దంకి రూరల్ సిఐ మల్లికార్జున రావు, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై యాస్మిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీగిరిలో అభయాంజనేయ స్వామివారి ఆగమన ఆరాధనోత్సవాలు



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 20**

శ్రీగిరి క్షేత్ర పాలకుడు అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలను జూలై 21 నుండి 23 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 21వ తేదీ మంగళ వారం ఉదయం అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం, భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ, సాయంత్రం అభయాంజనేయ స్వామి వారికి అర్చన, 6.30 లకు ఊంజల సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు మధుర గాయక వి వి ఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరీ జరుగుతాయి. 22 వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు హనుమత్ యాగం, పూర్ణాహుతి, సాయంత్రం 6.30 లకు భక్తులచే విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహిస్తారు. 23 వ తేదీ గురువారం ఉదయం 6 గంటలకు ములుకుట్ల సుబ్రహ్మణ్య శర్మ చే సుందరకాండ పారాయణ జరుగుతుంది, అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు ధర్మకర్తల మండలి ప్రతినిధులు కోరారు.

# దైవజనులు నాయకుడైన యెహోషువ వలే లోపములేనివారిగా జీవించాలి - బ్రదర్ చాట్ల గంగయ్య

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 20**

దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చ్- దోర్నాల గ్రామంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు రెవరెండ్ కాసి మల్ల రూబెన్ ఆధ్వర్యంలో సోమవారం దేవునికి మహిమకరంగా జరిగింది. సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సువార్తికులు ముండ్ల చిన్న కోటయ్య వాక్య పరిచర్య చేస్తూ దైవజనుడు ముందుగా తనకు తాను సిద్ధపడి దైవ సందేశాన్ని ఇతరులకు బోధిస్తూ సన్మార్గంలో ప్రజలను నడిపించాలని , సువార్తికుడు సమయమనక అసమయమనక సువార్త పరిచర్య చేయాలని తెలియచేయడం జరిగింది. దోర్నాల టౌన్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ మరియు మార్కాపురం జిల్లా క్రీస్తు సంఘ సువార్తికుల చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు సువార్తికులు చాట్ల గంగయ్య మాట్లాడుతూ దైవ సేవకులు అందరూ యెహోషువ వలె నాయకత్వపు లక్షణములను కలిగి ఉండాలని, లోపము లేని వారిగా జీవిస్తూ బలహీనంగా ఉన్నటువంటి సువార్తికులను బలపరుస్తూ వారికి చేయూతనిచ్చేవారిగా నాయకుడు ఉండాలని అదేవిధంగా యేసుక్రీస్తు యొక్క అడుగుజాడల్లో నాయకుడు నడుస్తూ





,అనేక మందిని నడిపించు వ్యక్తిగా , శక్తిగా ఉండాలని సేవకులను ఉద్దేశించి ప్రబోధించడం జరిగింది. దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజిలిస్ట్స్ అసోసియేషన్ మంత్లీ మీటింగ్ విచ్చేసిన సేవకులందరూ భారతదేశంలోని ప్రజలందరి క్షేమము మరియు ప్రభుత్వములను నడిపిస్తున్న నాయకుల క్షేమము కొరకు ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మిషనరీ బుట్టి పాల్ స్పర్జన్,గౌరవ అధ్యక్షులు రెవరెండ్ సింగా యేసుదానం, వైస్ ప్రెసిడెంట్ ప్రీచర్ చాట్ల ఇర్మియా, జనరల్ సెక్రెటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్ ,జాయింట్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ బరిగేల జాన్ ప్రసాద్ రావు, ట్రెజరర్ రెవరెండ్ యలకపాటి రంజిత్ రాజ్, రెవరెండ్ సింగా ఏసన్న, రెవరెండ్ పూర్ణ కంటి జేమ్స్ ,పాస్టర్ సన్నెపోగు ప్రభుదాసు, పులుకూరి కోటేష్, రెవరెండ్ జడ్డా నాగయ్య, రెవరెండ్ గుంటి బాబురావు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# షైనింగ్ స్టార్స్‌గా మెరిసిన విద్యార్థులు

## అవార్డు గ్రహీతలను అభినందించిన మండల విద్యాశాఖ అధికారులు

## 20 వేల నగదు, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం అందుకున్న ప్రతిభావంతులు

**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 20**

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి "షైనింగ్ స్టార్స్--2026" అవార్డుకు ఎంపికైన పుల్లలచెరువు మండల విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు ఘనంగా అభినందించారు. మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం మండలానికి గర్వకారణమని మండల విద్యాశాఖ అధికారులు ఎం. వెంకట భాస్కర్ మరియు ఎం. జె. ఇందిరా ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అవార్డు పొందిన ప్రతి విద్యార్థికి రూ.20,000 నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ అందజేయడం విశేషమన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సమానంగా ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం పుల్లలచెరువు మండల విద్యా ప్రగతికి నిదర్శనమని వారు తెలిపారు.విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల నిరంతర శ్రమ ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఇటువంటి అవార్డులు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించి, మరింత ఉన్నత ఫలితాలు సాధించేందుకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండలానికి మరిన్ని కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాబోయే విద్యా సంవత్సరాల్లో మరింత మంది విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులు సాధించేలా ఉపాధ్యాయులు



ప్రత్యేక శ్రద్ధతో బోధన చేపట్టాలని సూచించారు.షైనింగ్ స్టార్స్--2026 అవార్డు గ్రహీతలు

టీ. పవన్ కుమార్ -- జిల్లా పరిషత్ హైస్కూల్
బి. విద్య -- జిల్లా పరిషత్ హైస్కూల్
ఎన్. ప్రవీణ్ కుమార్ రెడ్డి -- సిద్ధార్థ హైస్కూల్
పి. భార్గవి -- సిద్ధార్థ హైస్కూల్
ఎం. కార్తికేయ -- సిద్ధార్థ హైస్కూల్
ఆర్. మనోహర్ నాయక్ -- సిద్ధార్థ హైస్కూల్

పుల్లలచెరువు మండలం నుంచి ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మండల విద్యా రంగానికి మరింత ఉత్సాహాన్ని నింపిందని వారు అన్నారు.

# విద్యార్థిని గడ్డం మెర్సీకి షైనింగ్ స్టార్స్ అవార్డు

అభినందించిన మన బాల భారతి పాఠశాల యాజమాన్యం




**సంతమాగులూరు, పెన్ పవర్, జూలై 20**

ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన "షైనింగ్ స్టార్స్--2026" అవార్డుల కార్యక్రమంలో మన బాల భారతి పాఠశాల విద్యార్థిని గడ్డం మెర్సీ పదో తరగతి పరీక్షల్లో 585 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే డి. జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ చేతుల మీదుగా రూ.20 వేల నగదు బహుమతి, పతకం, ప్రశంసా పత్రం అందుకుంది. ఈ సందర్భంగా మన బాల భారతి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న గడ్డం మెర్సీని పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఒంటెద్దు అంజిరెడ్డి, కరస్పాండెంట్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లు (మిన్నెకల్లు ఎస్సై), పాఠశాల నిర్వహణ భాగస్వామి దుగ్గంపూడి పవన్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, సహ విద్యార్థులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి పాఠశాలకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పిడిసిసి బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## చెరుకుపల్లి వెంకటరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 20**

కమర్షియల్ బ్యాంకులకు దీటుగా వివిధ రకాల రుణాలను పిడిసిసి బ్యాంకు మెరుగైన సేవలు అందిస్తుందని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకొని బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సి. ఎస్. పురం బస్టాండ్ సెంటర్ లో సోమవారం సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పిడిసిసి బ్యాంక్ అధికారులు రైతులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకార బ్యాంకులు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని అన్నారు. రైతులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులు, యువత అవసరాలకు అనుగుణంగా పీడీసీసీ బ్యాంకు నేడు కమర్షియల్ బ్యాంకులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రకాల ఆర్థిక సేవలను అందిస్తోందని తెలిపారు.వ్యవసాయ రుణాలు, బంగారు రుణాలు, ముద్ర రుణాలు, గృహ నిర్మాణ రుణాలు, ఇంటి ఆవరణలో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రుణాలతో పాటు వాహన రుణాలను కూడా అందుబాటులోకి ఉన్నాయని వెల్లడించారు పీడీసీసీ బ్యాంకు ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు రుణ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడానికి అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. రైతులు చిన్న వ్యాపారులు ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పిడిసిసి బ్యాంక్ జిల్లా మార్కెటింగ్ విభాగం గౌతం, మేనేజర్ జి వెంకటేశ్వరరావు, పామూరు పిడిసిసి బ్యాంక్ సూపర్వైజర్ టీ కొండప్ప నాయుడు మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధి కోసం సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు గ్రామీణ ప్రజలు బ్యాంకు సేవలపై పూర్తి అవగాహన కలిగి పిడిసిసి బ్యాంక్ ద్వారా రుణాలు పొంది సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ సిఈఓ లు శ్రీనివాసులు రెడ్డి, శేషారెడ్డి, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాశీరత్తమ్మ వర్ధంతి సందర్భంగా 400 మందికి అన్నదానం

- అభినందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ





**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూలై 20**

మారెళ్ళ కాశీ రత్తమ్మ 4 వ వర్ధంతి ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాశీరత్తమ్మ చిత్రపటానికి కుటుంబ సభ్యులతో పాటు పలువురు నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజికవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ మారెళ్ళ వివేకానంద.. సుబ్బారావు వారి తల్లిదండ్రుల పేరు మీద మారెళ్ళ వెంకటేశ్వర్లు కాశీరత్తమ్మ సేవా ట్రస్ట్ ప్రారంభించి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కాశీరత్తమ్మ నాలుగో వర్ధంతి సందర్భంగా 400 మంది పేదలకు భోజనం ఏర్పాటు చేసి వృద్ధులకు నూతన వస్త్రాలు అందించడం, శీలం శ్రీనివాసరావు కుటుంబానికి తోపుడు టిఫిన్ బండి ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటారని తెలిపారు. వారి కుటుంబంలో ముఖ్యమైన రోజులు సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకొని పేదలకు ఆర్థికంగా అండగా ఉండి పదిమందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఒంగోలు ఏ.ఎం.సి మాజీ ఛైర్మన్ మారెళ్ళ వివేకానంద, పేలప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా), నామినేని మోహనరావు, అయ్యన్న, నాగేశ్వరరావు, కొల్లా మధు, నూకతోటి శరత్ బాబు, రావుల పద్మజ, సుబ్బమ్మ, మారెళ్ళ సుబ్బారావు, రాజేశ్వరి, చిట్టి, చిలకమ్మా, కొమ్మి కృష్ణయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నూతన సీఐ రమేష్ బాబు ను కలిసిన నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 20:**

గుడ్లూరు సర్కిల్ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ డీ.రమేష్ బాబును గుడ్లూరుకు చెందిన నేత్రపురి శ్రీరామ సేవక్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి, తమను తాము పరిచయం చేసుకొని గుడ్లూరులో చేస్తున్న సేవా కార్యక్రమాలను గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వివరించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబును శాలువాతో సత్కరించి వారిని అభినందించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ నిర్వాహకులు ఎయిర్టెల్ చిన్న, ఇన్నమూరి. ప్రమీల సుధాకర్, గొల్ల అచ్యుతమణి, గుర్రం శ్రీహరి కృష్ణ ఇన్నమూరి గరటయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రులతో రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధుల కీలక భేటీ

## ఆక్వా, పొగాకు రంగాల సమస్యలపై వినతిపత్రాల సమర్పణ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధుల బృందం నేడు న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులను విడివిడిగా కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకమైన అంశాలపై ఈ సందర్భంగా చర్చించి, వినతిపత్రాలను అందజేశారు. సోమవారం కేంద్ర మంత్రులను కలిసిన వారిలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రుల బృందం కింజరాపు అచ్చెన్నాయుడు, డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, రాష్ట్రానికి చెందిన ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్రానికి చెందిన ఇతర ఎంపీలు ఉన్నారు. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఆయన నివాసంలో రాష్ట్ర మంత్రుల బృందం సమావేశమైంది. అమరావతిలో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ (ఎన్ ఎఫ్ డి బి) ప్రాంతీయ కార్యాలయం, ఆక్వా క్వారంటైన్ ఫెసిలిటీ ( ఏ క్యూ ఎఫ్) ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయడంపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో ఢిల్లీలోని 'వాణిజ్య భవన్'లో రాష్ట్ర మంత్రుల బృందం కీలక సమావేశం నిర్వహించింది. ఆక్వాకల్చర్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు, ఎగుమతిదారుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాణిజ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆక్వాకల్చర్ రంగం సమస్యలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి రాష్ట్ర మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే రొయ్యల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందని, ఈ రంగంపై లక్షలాది మంది రైతులు, కార్మికులు, హేచరీలు, ఫీడ్ తయారీదారులు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతిదారులు ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు గణనీయంగా పడిపోవడం, ఉత్పత్తి వ్యయం (ముఖ్యంగా ఫీడ్ ధరలు) భారీగా పెరగడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని రెండు కీలక విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అందులో భాగంగా, ఫిష్ మీల్ ఎగుమతులను నియంత్రించి దేశీయ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఫీడ్ తయారీ వ్యయం తగ్గించి రైతులకు ఉపశమనం కలిగించాలని కోరారు. అలాగే, నమోదు చేసుకున్న రొయ్యల ఫీడ్ తయారీ సంస్థలకు మాత్రమే పరిమిత స్థాయిలో, 2021 నాటి విధానాన్ని అనుసరించి తగిన నియంత్రణలతో జన్యుమార్పిడి సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల వల్ల ఫీడ్ తయారీ ఖర్చు తగ్గి, రైతుల ఆదాయం మెరుగుపడటంతో పాటు భారత రొయ్యల ఎగుమతుల పోటీతత్వం, విదేశీ మారకద్రవ్య ఆదాయం, లక్షలాది కుటుంబాల జీవనోపాధి రక్షించబడుతుందని మంత్రులు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ నివాసంలో జరిగిన భేటీలో అమరావతిలో ఎన్ ఎఫ్ డి బి ప్రాంతీయ కార్యాలయం, ఆక్వా క్వారంటైన్ ఫెసిలిటీ (ఎ.క్యూ.ఎఫ్.) ఏర్పాటు గురించి చర్చించారు. విశాఖపట్నం వేదికగా జరిగిన ఎగుమతుల వాణిజ్య సదస్సులో కేంద్ర మంత్రి గారు దీనికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. దీనికి అనుగుణంగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జీవో నెం.146 ద్వారా అమరావతి సమీపంలో 7.89 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. డిపిఆర్ తయారీ, పరిశీలనలు, ఆర్థిక అనుమతులు, నిధుల విడుదల, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి 2028 నాటికి ఈ కేంద్రాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఈ కేంద్రాల ఏర్పాటు వల్ల ఎన్‌ఎఫ్డీబి ప్రాంతీయ కార్యాలయం, ఆక్వా క్వారంటైన్ ఫెసిలిటీ, శిక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చి ప్రజలకు, ఆక్వా రంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. నమ్మకమైన బ్రూడ్ స్టాక్ తయారీ సంస్థల విస్తరణకు, క్వారంటైన్ నిబంధనల సడలింపునకు తగిన చర్యలు తీసుకోవాలని, 2021 నాటి భద్రతా నిబంధనలను అనుసరించి అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వాణిజ్య భవన్ సమావేశంలో పొగాకు ఎగుమతులకు ప్రోత్సాహకాలు అందించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గారికి వినతిపత్రం సమర్పించారు. భారతదేశ ఎఫ్‌సీవీ పొగాకు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, ఈ రంగంపై లక్షలాది మంది రైతులు, కూలీలు ఆధారపడి ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం పొగాకు ఎగుమతిదారులకు తగిన ప్రోత్సాహకాలు అందకపోవడం వల్ల అంతర్జాతీయ మార్కెట్లో గట్టి పోటీని ఎదుర్కొంటున్నారని మంత్రులు వివరించారు. ఈ నేపథ్యంలో, హెచ్ ఎస్ కోడ్ 2401 (2401 10, 2401 20, 2401 30) కింద ఉన్న అన్‌మాన్యుఫ్యాక్చర్డ్ పొగాకుకు ఆర్‌ఒ డిటిఇపి పథకాన్ని వర్తింపజేయాలని, అలాగే ఎగుమతి రుణాలపై రాయితీ వడ్డీ రేట్ల పరిధిలోకి కూడా దీనిని తీసుకురావాలని తెలిపారు. భారత్ నుండి ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతులు 2021-22లో 105.21 మిలియన్ కిలోల (విలువ రూ. 2,909.99 కోట్లు) నుండి 2025-26 నాటికి 155.05 మిలియన్ కిలోలకు (విలువ రూ. 7,782.98 కోట్లు) పెరిగాయని, ఇది భారత పొగాకు నాణ్యతకు నిదర్శనమని వివరించారు. జింబాబ్వే, బ్రెజిల్ వంటి దేశాలు తమ ఎగుమతిదారులకు భారీగా ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తున్నందున, భారత పొగాకు ఎగుమతిదారులు అంతర్జాతీయ పోటీలో నిలబడటానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రొయ్యల, పొగాకు రైతుల సంక్షేమం, ఆయా రంగాల స్థిరాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని, కేంద్ర మంత్రులు ఈ అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రుల బృందం వెల్లడించింది.

## వ్యవసాయ విశ్వవిద్యాలయ సమావేశంలో పాల్గొన్న కదిరి పార్థసారథి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 20**

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పివి సత్యనారాయణ ని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ కదిరి పార్ధసారధి సోమవారం కలిశారు. గుంటూరులోని లామ్ యూనివర్సిటీ లో వైస్ ఛాన్సలర్ సత్యనారాయణ అధ్యక్షతన విసి చాంబర్ నందు ప్రైవేట్ వ్యవసాయ కళాశాలల యాజమాన్య ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంవత్సరంలొ త్వరలో జరిగే కౌన్సిలింగ్ ప్రక్రియ, అడ్మిషన్స్, తదితర అంశాలపై చర్చించారు. అదేవిదంగా ప్రవేట్ కళాశాలల అభివృద్ధి కి సహకరించాలని వైస్ ఛాన్సలర్ సత్యనారాయణ ను కోరారు. ఈ కార్యక్రమంలొ విశ్వవిద్యాలయం రిజిస్టార్ డాక్టర్ మని, డీన్ అఫ్ అగ్రికల్చర్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసులు, కళాశాలల కరస్పాండెంట్స్ జానకిరామ్ రెడ్డి, చంద్రమౌళి, మూర్తి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మి నారాయణ, ముత్యాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామికి ఆదాయం రూ. 2,48,975/- లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 20**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.2,48,975/- లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిక్కెట్లు అమ్మకం ద్వారా జమ రూ.1, 03,920/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.29,660/- లు, శాశ్వత అన్నదాన పథకం నకు రూ,43,231/- లు , స్వామివారి పంచామృత అభిషేకమునకు రూ .22,048/- లు, మహా ప్రాకార నిర్మాణమునకు రూ.50,116/- లు వచ్చినట్లు తెలిపారు మహాప్రాకార నిర్మాణమునకు కంభం మండలం లింగోజుపల్లి గ్రామ వాస్తవ్యులు రావూరి లక్ష్మీనారాయణ ధర్మపత్ని సుజాత కుమారుడు చరణ్ నవీన్ కుమార్ రూ,50,116/- లు అందజేసినట్లు తెలిపారు.

## పాఠశాల, కళాశాల బస్సుల తనిఖీ

### విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**పెద్దారవీడు పెన్ పవర్ జూలై 20**

ఎస్పి గారి ఆదేశాల మేరకు, త్రిపురాంతకం సీఐ గారి పర్యవేక్షణలో పెద్దారవీడు ఎస్ఐ సైదుబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కే.ఎల్.రావు సంయుక్తంగా స్థానిక పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులను విస్తృతంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సురక్షిత రవాణాయే ధ్యేయంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా బస్సుల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు , ఇన్సూరెన్స్, డ్రైవర్ల లైసెన్సులతో పాటు వాహనాల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బస్సులను ఎప్పటికప్పుడు పూర్తి రోడ్డు యోగ్యమైన స్థితిలో నిర్వహించాలి. సామర్థ్యానికి మించి విద్యార్థులను బస్సుల్లో ఎక్కించకూడదు. డ్రైవర్లు అతివేగంగా వాహనాలను నడపరాదు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి. పాఠశాల, కళాశాల యాజమాన్యాలు భద్రతా ప్రమాణాల విషయంలో ఎటువంటి రాజీ పడకూడదు అని తెలియచేశారు. సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. విద్యార్థుల రవాణా విషయంలో ఎలాంటి చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా యాజమాన్యాలు, డ్రైవర్లపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## ఆంజనేయస్వామి ఆలయనిర్మాణం కోసం విరాళం అందజేత

**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 20:**

గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం కోసం కందుకూరు వాస్తవ్యులు ( కోకిల హోటల్ ) వీరపనేని వెంకట నారాయణ,లలిత,నందిని, నితీష్ కుమార్ గార్లు రూ:5,116/- లను విరాళం ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు కు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో హనుమాన్ దీక్షా గురుస్వామి నాగినేని కోటేశ్వరరావు పాల్గొన్నారు. వారి కార్యాలయం వద్ద విరాళమును ధాత నారాయణ అందించారు. వారికి ఆ సీతారామ లక్ష్మణ భరత శత్రుజ్ఞ పరివార దేవత సమేత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున హనుమంతరావు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 60 ఫిర్యాదులు





**మార్కాపురం పెన్ పవర్ జూలై20**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా పోలీసు అధికారులతో కలిసి సోమవారం మార్కాపురం జిల్లా పోలీసు కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్రంగా విచారణ జరిపి, ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఓఎస్డీ (అడ్మిన్) గారు ఆదేశించారు. వివిధ సమస్యలతో పోలీసు కార్యాలయాలకు వచ్చే బాధితులకు పోలీసు శాఖ భరోసాగా నిలవాలని, ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదుల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారికి ప్రత్యేక శ్రద్ధతో స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మార్కాపురం సీఐ అల్తాఫ్ హుస్సేన్, త్రిపురాంతకం సిఐ అస్సన్, టీవీ పల్లి ఎస్ఐ శివ బసవరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న కొమరోలు మండల షైనింగ్ స్టార్స్





**కొమరోలు పెన్ పవర్ జూలై 20**

10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికైన కొమరోలు మండలానికి చెందిన ఏడు మంది విద్యార్థులు సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత తదితర అధికారుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంస పత్రాలు నగదు బహుమతులు అందుకున్నారు. గత మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మూడు పాఠశాలలో చెందిన ఏడు మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. వారిలో కొమరోలు లోని సర్వైట్ హైస్కూల్ కు చెందిన పోలిరెడ్డి ప్రవల్లిక, కొమరోలు ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాలకు చెందిన యు. వి. రామ తులసి, ఎం ఎల్ వి ఛాయ, ఏ రక్షితభాయి, ఎం సాత్విక్, , కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ కు చెందిన ఓ రక్షిత భాయి, ఎస్.కె మునాఫ్ , రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యారు. షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికైన విద్యార్థులను సన్మానించి అభినందించేందుకు మార్కాపురం లోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండలానికి చెందిన ఏడు మంది షైనింగ్ స్టార్స్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు,ప్రశంసా పత్రాలు,, 20,,000 రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందుకున్నారు. ఆ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి తో పాటు పలువురు శాసనసభ్యులు, గుంటూరు ఆర్జెడి, మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు కొమరోలు మండలానికి చెందిన విద్యాశాఖ అధికారులు,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ చార్జిని ఖండించిన సిపీఎం

### *నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ*

**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 20**

నీట్ ప్రశ్నాపత్రాలు లీకేజ్ కి కారకులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయాలని , ఢిల్లీలో జరుగుతున్న నిరసన ర్యాలీకి నాయకత్వం వహించిన యువజన విద్యార్థిపై లాఠీచార్జి ని ఖండిస్తూ, గుడ్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ సోమవారం నిర్వహించారు. స్థానిక హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యారంగాన్ని కార్పొరేట్ కనుసన్నలలో నడుపుతూ, విద్యార్థుల యొక్క భవిష్యత్తును సర్వనాశనం చేస్తుందని దానిలో భాగమే నీట్ ప్రశ్నాపత్రాల లీకేజ్ అని ఆయన ప్రభుత్వ విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వమే ఈ లీకేజీలను ప్రోత్సహిస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తుందని అన్నారు. దీనికి కారకులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 23 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న, సోనం చాంగ్ ను, పలకరించకపోవడం సరైనది కాదుఅని అన్నారు, కేంద్ర ప్రభుత్వం వెంటనే , జోక్యం చేసుకొని కేంద్ర మంత్రిని రాజీనామా చేయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం.జాలయ్య, ఎం.వెంకటేశ్వర్లు, దామా కృష్ణయ్య, వర్ధినేని సిద్దయ్య, కొమరగిరి అంజయ్య, తలపల ఆనందరావు. సిపిఎం శాఖ కార్యదర్శి గుత్తి మల్లికార్జున, రామాల శ్రీనివాస్ రెడ్డి, రాపూరి మాల్యాద్రి, ఎస్కే ఖాదర్ బాషా, రాపూరి సురేష్, శ్రీను, కొలకలూరి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.






# నారీశక్తి వికాసమే వికసిత భారత్ లక్ష్యం

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి

**మార్కాపురం పెన్ పవర్ జూలై20**



మహిళలకు దేశ గతిని మార్చే శక్తి ఉందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు.. మహిళల సాధికారతకు దారితీసే మహిళా రిజర్వేషన్ బిల్లును మరోసారి పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళల సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రదర్శించిన మహోన్నత దృక్పథం దేశ రాజకీయాల్లో అరుదైన ఉదాహరణగా నిలిచిందని రఅన్నారు. ఈ బిల్లుకు క్రెడిట్ నాకేమీ వద్దు, మీ ఖాతాలో వేసుకోండి అంటూ గతంలోనే పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చెప్పిన మాటలు ఆయన గొప్ప మనసుకు నిదర్శనమన్నారు. మహిళల అభివృద్ధి అనే అత్యంత కీలక అంశంలో రాజకీయాలకు తావులేకుండా అన్ని పార్టీలు ఒకే దారిలో నడవాలని ప్రధాని మోదీ ప్రతిపక్షాలకు ఇచ్చిన హితబోధను ఆయన గుర్తుచేశారన్నారు. ఈ చారిత్రాత్మక బిల్లును ప్రతి పార్టీ తమ విజయంగా భావించాలన్న ప్రధాని సందేశాన్ని విపక్షాలు ఆచరణలో పెట్టాలని కోరారు.. మహిళలకు అధికారం ఇవ్వడం అంటేనే వికసిత భారత్‌కు బలమైన పునాది వేయడమేనని ఆయన అన్నారు.

# గర్భిణులు, బాలింతలకు ఉచిత 'పోషణ్ కిట్ల' పంపిణీ





**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) జూలై 20:**

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా బాపట్ల పార్లమెంట్ పరిధిలోని గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన ఉచిత పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. లోక్‌సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి. కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ పంపిణీ కార్యక్రమం సోమవారం ముమ్మరంగా సాగింది. కొరిశపాడు, బల్లికురవ మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు, అద్దంకి పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు ఈ 'పోషణ్ కిట్లను' అందజేశారు. గెయిల్ ఇండియా సీఎస్ఆర్ నిధులతో, అవంత్ ఫౌండేషన్, కృష్ణప్రసాద్ ఫౌండేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన పోషకాహారం అందించాలన్న ఉద్దేశంతో ఈ కిట్లను రూపొందించారు. తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఎంతో అవసరమైన పోషక విలువలతో కూడిన కిట్లను ఉచితంగా అందిస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్‌కు ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# హై స్కూల్ ప్లస్ గిద్దలూరుకు నూతన (లెక్చరర్లు) పిజిటి సిబ్బంది

**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**

గిద్దలూరులోని పీ ఎం హైస్కూల్ ప్లస్ పాఠశాలకు ఇటీవల ప్రభుత్వం క్వాలిఫికేషన్ ఉన్న ఉపాధ్యాయులను ప్రమోషన్ ద్వారా లెక్చరర్లుగా నియమించింది. దీనితో హైస్కూల్ ప్లస్,గిద్దలూరుకు పూర్తి సిబ్బంది నియమించబడ్డారని హైస్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ సిద్దేశ్వర శర్మ తెలిపారు. తెలుగు సబ్జెక్టుకు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ఇంగ్లీష్ సబ్జెక్టుకు అన్నపురెడ్డి. శ్రీరామి రెడ్డి, ఫిజిక్స్ సబ్జెక్టుకు సింగరి రాజేంద్రప్రసాద్, కెమిస్ట్రీ సబ్జెక్టుకు వెంకాయమ్మ, మ్యాథమెటిక్స్ కు సగీర్, బాటనీ సబ్జెక్టుకు మొరసా. బాల గురవయ్య, జువాలజీ సబ్జెక్టుకు శోభారాణి లు ఇంటర్ విద్యార్థినులకు విద్యాబోధన చేస్తున్నారు. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరంలో 33 అడ్మిషన్లు, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 42 అడ్మిషన్లు మొత్తం 75 మంది విద్యార్థినీలతో హై స్కూల్ ప్లస్ కళకళలాడుతుందని లెక్చరర్ల బృందం తెలిపారు. ఎంపీసీ విద్యార్థినిలకు జే.ఈ.ఈ మెయిన్స్ , బైపిసి విద్యార్థినీలకు నీట్ కు సంబంధించిన ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ సిద్దేశ్వరమ్మ తెలిపారు. ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ పొందడానికి ఈనెల చివరి వరకు గడువు ఉందని తెలిపారు.



# జీ ఓ 396 ను రద్దు చేయాలి

## – దస్తావేఖరుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలకొండ నరసింహారావు, పట్టణ అధ్యక్షులు ఎం.హరిబాబు డిమాండ్

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

భూములు రిజిస్ట్రేషన్ కోసం వచ్చే కక్షి దారులకు సహాయపడే దస్తావేఖర్లకు నష్టం కలిగించే 396 జీవోను రద్దు చేయాలని దస్తావేఖర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాలకొండ నరసింహారావు, పట్టణ అధ్యక్షులు ఎం.హరిబాబు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గుంటూరు రోడ్డులో గల జిల్లా రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేఖర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా కొన్ని మార్పులు తీసుకొచ్చి రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను తీసుకొస్తున్నారని దీనివలన కక్షదారులకి నష్టదాయకంతో పాటుగా రిజిస్ట్రేషన్లు నమ్ముకుని జీవనం సాగిస్తున్న దస్తావేఖర్లకు కూడా నష్టం కలుగుతుందని అన్నారు. ఒక స్థలం కానీ భూమి గానీ రిజిస్టర్ కావాలి అంటే దస్తావేఖరి అనేక రకాలుగా కక్షిదారులకు సేవలు అందించి రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తారని అలా కాకుండా సేవా కేంద్రాల ద్వారా ప్రైవేట్



ఏజెన్సీ వారికి ఇస్తే రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి చాలా ఇబ్బంది కలుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ వృత్తిపై ఆధారపడి లక్షల కుటుంబాలు జీవిస్తున్నారని ఆ కుటుంబాలకు ఇబ్బందు లేకుండా ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు సరైన నిర్ణయాన్ని తీసుకోవాలని వారు కోరారు. ఈ పెన్ డౌన్ కార్యక్రమంలో పఠాన్ నాయబ్ ఖాన్, నాగేశ్వరరావు, బండారు నారాయణ, షేక్ ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ అక్రమాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

## సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన.. సోనం వాంగ్‌చుక్ దీక్షకు సంఘీభావం




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రముఖ సామాజికవేత్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షకు, సీజేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళనకు సంఘీభావం తెలుపుతూ సోమవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలులో ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. సుందరయ్య భవన్ నుంచి కర్నూలు రోడ్డుమీదుగా నినాదాలతో సాగిన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని సాగర్ హోటల్ సెంటర్‌కు చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. నీట్ అక్రమాలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్యకర్తలు కేంద్ర విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే మాబు మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా ఉద్యమాలను అణచివేస్తోందని విమర్శించారు. సీజేపీ నేతృత్వంలో ఎస్ఎఫ్ఐ, ఐసా తదితర విద్యార్థి సంఘాలు నిర్వహించిన 'చలో పార్లమెంట్' కార్యక్రమంపై లాఠీచార్జి, భాష్పవాయు ప్రయోగం, నీటి ఫిరంగులతో దాడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని అన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశంలో కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శిస్తూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జీవీ కొండారెడ్డి మాట్లాడుతూ, ఎన్‌టీఏ, ఎన్‌సీఈఆర్‌టీల్లో ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి చెందిన వ్యక్తులు కీలక స్థానాల్లో ఉండటంతో పరీక్షల నిర్వహణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. నీట్ అక్రమాలకు కేంద్రంగా మారిన ఎన్‌టీఏను రద్దు చేసి, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థి ఉద్యమాలను అణచివేయడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ, బీజేపీ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. నీట్ తరహా పరీక్షల నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వి. బాలకోటయ్య, బంకా సుబ్బారావు, నెరుసుల వెంకటేశ్వర్లు, జి. రమేష్, గంటెనపల్లి శ్రీనివాసులు, కంకణాల రమాదేవి, జి. ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఘట్టమనేని శ్రీనివాసరావు, టి. రాము, వి. మోజెస్, బీవీ రావు, మారెళ్ల సుబ్బారావు, తంబి శ్రీనివాసులు, టి. భక్తసింగ్ రాజు, టి. మహేష్, టీవీఆర్ సుబ్బారావు, సిహెచ్ లక్ష్మీనారాయణ, బి. వెంకటరావు, దారా వెంకటేశ్వర్లు, వి. మాలకొండయ్య, కే. శ్రీనివాసరావు, రాజేశ్వరి, అమీర్, దామా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును సందర్శించిన జిల్లా కలెక్టర్



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

ఒంగోలు భాగ్యనగర్ లోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సోమవారం సందర్శించారు. నెలవారీ తనిఖీలలో భాగంగా సందర్శించి గోదాము షట్టర్లకు వేసిన తాళాలు, సీల్ ను పరిశీలించారు. ఈ ప్రాంగణంలో కల్పిస్తున్న భద్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిఆర్ఓ పివి రమణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# కుమారుడు దివ్యేష్ రెడ్డి తో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

శ్రీ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆయన కుమారుడు ముత్తుముల దివ్యేష్ రెడ్డి కలసి ఆదివారం నాడు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండ్రి , కుమారులను ఆలయ అర్చకులు వేదాస్సీసులు అందజేశారు.

# షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్నా షేక్ మెహతాబ్

## అందజేసిన కలెక్టర్ విజయ సునీత




**మార్కాపురం పెన్ పవర్ జూలై 20**

2025-26 విద్యా సంవత్సరం కు షైనింగ్ స్టార్ అవార్డు ను జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతులు మీదుగా బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని షేక్ మెహతాబ్ అందుకున్నారు.సోమవారం మార్కాపురం లోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మార్చిలో జరిగిన 10 వ తరగతి పరీక్షల్లో అత్యున్నత ప్రతిభను చూపిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ కృషి ,పట్టుదల విజయానికి సోపానాలని,క్రమశిక్షణ, మంచి నడవడికతో చదువుతూ ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని విద్యార్థుల కు ఉపదేశించారు.మెహతాబ్ కు 20 వేల నగదు,ప్రశంసా పత్రం,మెడల్ కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాస్, కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గుంటూరు రీజినల్ జాయింట్ డైరెక్టర్ పి.లింగేశ్వర్ రెడ్డి, మార్కాపురం జిల్లా విద్యాశాఖాధికారి యస్.సుబ్బారావు, ఎర్రగొండపాలెం విద్యాశాఖాధికారులు పి.ఆంజనేయులు ,మల్లునాయక్, బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ,విద్యార్థిని మెహతాబ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదం అనితెలిసి చదువుకున్న వారే ఇలా చేస్తే.....!!

## ఆటోల వెనుక వేలాడుతూ పాఠశాలకు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

ప్రమాదమని తెలిసి మూర్ఖంగా వ్యవహరించటం అంటే ఇదేనేమో!అందులో చదువుకున్న విజ్ఞానులు చేయటం విచిత్రం. నిత్యం ఆటోల ప్రమాదాలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న, కనులారా చూస్తూ అదేనేరం చేయటం ప్రజలు పరిపాటై పోయింది. ఆటోల్లో పరిమితికి మించి ఎక్కటమే కాకుండా ఆటో వెనుక భాగంలో వ్రే లాడుతూ వెళ్లటం నిత్యం జరుగుతున్న తతంగమే. గిద్దలూరు లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నిబంధనలకు విరుద్ధంగా ఆటోల వెనుక భాగంలో నిలబడి



ప్రయాణించడం ఆందోళన కలిగిస్తోంది. ఆటోల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించడంతో కొందరు వెనుక భాగంలో వేలాడుతూ ప్రాణాలను పణంగా పెట్టి పాఠశాలకు వెళ్తున్నారు. రద్దీ రహదారులపై ఈ విధంగా ప్రయాణించడం వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెను ప్రమాదానికి దారితీయొచ్చని హెచ్చరిస్తున్నారు.. కానీ ఇదేవిధంగా నిత్యం జరుగుతోంది. పోలీస్ శాఖ స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రయాణికుల సంఘం కోరుతుంది.

# విద్యా వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న మంత్రి నారా లోకేష్

## -ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్





**కందుకూరు పెన్ పవర్,జూలై 20**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. ప్రకాశం జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించిన "షైనింగ్ స్టార్స్-2026" కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్,మారిటైం బోర్డు చైర్మన్ దామాచర్ల సత్య తో కలసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సి డా"కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. 10వ తరగతి -2026, ఇంటర్మీడియట్-2026 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, పురస్కారాలతో సత్కరించారు. కొంతమంది విద్యార్థులు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా మెమంటోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి డా"శ్రీకాంత్ మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేశారని అన్నారు. టెన్త్ క్లాసులో అత్యధిక మార్కులు సాధించిన వారిని న్యూస్ పేపర్ లో మొదటి పేజీలో వేయించి ప్రభుత్వ పాఠశాలల, విద్యార్థుల గౌరవాన్ని పెంచారని అన్నారు. తల్లికి వందనం కూడా ఎంతమంది పిల్లలు ఉంటే కొంతమందికి మన కూటమి ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 60 ఫిర్యాదులు



**మార్కాపురం పెన్ పవర్ జూలై20**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా పోలీసు అధికారులతో కలిసి సోమవారం మార్కాపురం జిల్లా పోలీసు కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్రంగా విచారణ జరిపి, ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఓఎస్డీ (అడ్మిన్) గారు ఆదేశించారు. వివిధ సమస్యలతో పోలీసు కార్యాలయాలకు వచ్చే బాధితులకు పోలీసు శాఖ భరోసాగా నిలవాలని, ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఫిర్యాదుల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారికి ప్రత్యేక శ్రద్ధతో స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, మార్కాపురం సీఐ అల్తాఫ్ హుస్సేన్, త్రిపురాంతకం సిఐ అస్సన్, టీవీ పల్లి ఎస్ఐ శివ బసవరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దస్తావేజు లేఖరుల పెన్ డౌన్





**గిద్దలూరు పెన్ పవర్ జులై 20**

గిద్దలూరు లో రిజిస్ట్రేషన్ ౘ స్టాంపుల శాఖను ప్రైవేటీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.396 అమలుకు వ్యతిరేకంగా, ఆంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖరుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గిద్దలూరులో సోమవారం నుంచి జూలై 20 నుంచి 31 వరకు పెన్‌డౌన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెన్‌డౌన్ కార్యక్రమం తొలి రోజు సందర్భంగా గిద్దలూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందించారుఅందించారు.అనంతరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు కోరే సుబ్బారావు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం కల్పించడం వల్ల దస్తావేజు లేఖరులు, వారి సహాయకులు, స్టాంపు వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, ఈ జీవో అమలుతో ప్రజల ఆస్తుల భద్రతపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఈ జీవోలను ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతులమీదుగా షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న స్పందన విద్యార్థులు

## అనంతరం పాఠశాలలో కూడా ఘన సన్మానం

**గిద్దలూరు పెన్ పవర్ జులై 2**

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందించే ప్రతిష్ఠాత్మక "షైనింగ్ స్టార్ అవార్డులను రాచర్ల మండలానికి చెందిన స్పందన హై స్కూల్ విద్యార్థులు కె. రెహానా, వి. నాగ సురేంద్ర, పి. దివ్య, ఒ. అక్షయ్ నేడు మార్కాపురంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున విద్యార్థులకు మెడల్, సర్టిఫికేట్ మరియు రూ.20,000 నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, గుంటూరు ఆర్.జే.డి. లింగేశ్వర రెడ్డి, మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు, వివిధ మండలాల ఎం.ఇ.ఓ. లు, పాఠశాల డైరెక్టర్ పాల్గొన్నారు. అనంతరం షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న విద్యార్థులతో పాటు, ×××లో సీట్లు సాధించిన విద్యార్థులు కె. రెహానా (నూజివీడు క్యాంపస్), ఎస్. ప్రణవి (ఒంగోలు క్యాంపస్) లకు స్పందన హై స్కూల్‌లో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లితండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించి, స్కూల్ తరపున మెమెంటో అందించి వారి విజయాలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఈ విజయాలు వారి కృషికి, ఉపాధ్యాయుల అంకితభావానికి, తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజేతలను ఘనంగా అభినందించారు.



# గిద్దలూరు గాయత్రి ఆస్పత్రిలో రాయితీపై వైద్య సేవలు ఆగస్ట్ 20 వరకు రాయితీ వర్తింపు





**గిద్దలూరు, పెన్ పవర్, జూలై 20**

గిద్దలూరు పట్టణంలో 10 రూపాయల డాక్టర్ స్థాపించిన గాయత్రి ఆస్పత్రిలో వివిధ వైద్య సేవలను అందించడానికి రోగులకు ప్రత్యేక రాయితీని కల్పిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహక వైద్యులు డాక్టర్ ఎన్.బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ కె. గాయత్రి తెలిపారు. ఈ రాయితీ ఈ నెల 20 నుంచి ఆగస్ట్ నెల 20 వరకు వర్తింపచేయనున్నట్లు చెప్పారు. గైనిక్, ఆర్థోపెడిక్,జనరల్ సర్జన్ విభాగాలకు సంబంధించిన చికిత్సలు,శస్త్ర చికిత్సలపై రాయితీలు పొందవచ్చు.ఆయా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు 8877643499,8008662762 నంబర్లను సంప్రదించవచ్చు.

# భిన్నమైన ప్రేమ కథ చెన్నై లవ్ స్టోరీ

## - హీరో కిరణ్ అబ్బవరం - ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో సందడి చేసిన చెన్నై లవ్ స్టోరీ చిత్ర బృందం





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూలై 20**

ఇప్పటివరకు ఎవరు చూడని సరికొత్త ప్రేమ కథను చెన్నై లవ్ స్టోరీ ద్వారా తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నామని కచ్చితంగా ఇది భిన్నమైన లవ్ స్టోరీ అని సినిమా చూసిన ప్రతి ప్రేక్షకుడు భావిస్తాడని చెన్నై లవ్ స్టోరీ హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. రవి నంబూరి దర్శకత్వంలో ఈనెల 24వ తేదీ విడుదల అవుతున్న చెన్నై లవ్ స్టోరీ ప్రమోషన్లో భాగంగా ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హీరోయిన్ గౌరీ ప్రియతో కలిసి కిరణ్ మాట్లాడారు. విభిన్నమైన ప్రేమ కథతో వస్తున్న ఈ చిత్రాన్ని అభిరుచి గల తెలుగు ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి ఫీల్ గుడ్ ప్రేమకథతో ఇంటిల్లిపాదీ చూసి ఆనందించేలా చెన్నై లవ్ స్టోరీ ఉంటుందని ప్రేక్షకులు ఆదరించాలని హీరోయిన్ గౌరీ ప్రియ కోరారు. దర్శకుడు రవి నంబూరి ఎంతో చక్కగా ఈ చిత్రాన్ని తీశారన్నారు. ఈ చిత్రానికి సంగీతం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు. అనంతరం పేస్ కాలేజి విద్యార్థులతో కలిసి సినిమా ప్రమోషన్ లో వాళ్ళు పాల్గొన్నారు. హీరో హీరోయిన్లతో ఫోటోలు దిగేందుకు విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో పేస్ కాలేజీ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల పరిష్కారానికి ప్రజాభిప్రాయ సేకరణ

**బొబ్బూరి రమేష్**



**సి.ఎస్.పురం,పెన్ పవర్ జూలై 20**

మండల కేంద్రంలోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ గ్రామస్తులతో ఇంటి స్థలాల అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ భూములను గుర్తించి అర్హులైన ప్రజలకు ఇంటి స్థలాల కేటాయింపుపై గ్రామస్తుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. గ్రామంలో స్థలాల అవసరం ఉన్న కుటుంబాల వివరాలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై స్థానికులతో చర్చించారు.ఈ సందర్భంగా బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ ఇంటి స్థలం లేని అర్హులందరికీ ప్రభుత్వ భూమిలో స్థలాలు కేటాయించేలా ప్రజాభిప్రాయాన్ని సేకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలకు శాశ్వత నివాస హక్కు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, గ్రామస్థులు సహకరించి తమ వివరాలను అందించాలని కోరారు.ఈ సమావేశంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, గ్రంధి హేమ సుందరం, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పాలిశెట్టి సత్యం, బత్తుల వెంకటాద్రి, దేరంగుల తిరుపతయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# కొండబోయినపల్లిలో సామాజిక శంఖారావం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 20**

సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండబోయినపల్లి గ్రామంలో కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సమస్యలను అధ్యయనం చేశారు స్మశానం లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని స్థలాన్ని కేటాయించాలని, గ్రామంలో పలువురికి ఇంటి నిర్మాణానికి స్థలాలు లేవని స్థలాలు కేటాయించాలని, వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వీధి దీపాలు తక్షణమే ఏర్పాటు చేయాలని , ఎలిమెంటరీ పాఠశాలలో 34 మంది విద్యార్థులు ఉన్నారు కానీ ఒక టీచర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని రెండవ టీచర్ నియమించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు 54 కుటుంబాల గాను ఐదు కుటుంబాల కు మాత్రమే ఉన్నాయని మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు ఈ కార్యక్రమంలో సామాజిక శంఖారావం మండల కోఆర్డినేటర్ బక్క జేసురత్నం, సిఐటియు కార్యకర్తలు బక్క ఏసురత్నం, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో ముద్రగడ కుటుంబ సభ్యులను కిమ్స్ అధినేత చైతన్య రాజు పరామర్శ

**అమలాపురం, పెన్ పవర్, జూలై 20**

మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆకస్మిక నిర్యాణం పట్ల ప్రముఖ విద్యాసంస్థల అధినేత కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. ముద్రగడ సమాధిని సందర్శించి, పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. ముద్రగడతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని, ఈ ప్రాంత అభివృద్ధిలో ఆయన పోషించిన విశిష్ట పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం, ముద్రగడ వారసులు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబుని, ముద్రగడ బాలు నికుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు.



అక్షర గౌడ ఫ్యాషన్ సీక్రెట్స్

# మాస్ మహారాజా కొత్త లవ్ స్టోరీ... ఆ హీరోయిన్ తో రొమాన్స్ ఫిక్స్!



అదితి మెరిసే చీర లుక్‌లో తలదాచుకుంది

టాలీవుడ్‌లో సరికొత్త మల్టీస్టారర్ కాంబినేషన్లకు ఎప్పుడూ విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా బాక్సాఫీస్ వద్ద తనదైన మాస్ ఎనర్జీతో దూసుకుపోయే 'మాస్ మహారాజా' రవితేజ, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో అలరించే హీరో శ్రీవిష్ణు కలయికలో ఓ భారీ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం రూపుదిద్దుకోబోతోంది. అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో, టాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి తెరకెక్కించనున్న ఈ సినిమా గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక సెన్సేషనల్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ క్రేజీ మల్టీస్టారర్‌లో రవితేజ సరసన జోడీగా నటించబోయే హీరోయిన్ ఎవరనే సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడింది. ఆ వివరాలు చూద్దాం..



**మలయాళ ముద్దుగుమ్మతో మాస్ మహారాజా రొమాన్స్:**
ఈ మోస్ట్ అవైటెడ్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రవితేజ సరసన కథానాయికగా మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ ఎంపికైనట్లు టాలీవుడ్ వర్గాల్లో గట్టిగా టాక్ వినిపిస్తోంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కేయు మోహనన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మాళవిక, తన గ్లామర్ మరియు యాక్టింగ్ స్కిల్స్‌తో సౌత్ ఇండియాలోనే మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఈ సరికొత్త కాంబో వెండితెరపై సరికొత్త రొమాంటిక్ మ్యాజిక్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

**హసిత్ గోలి మార్క్ వినోదం - క్రేజీ టైటిల్స్:**
'రాజ రాజ చోర', 'స్వాగ్' వంటి విభిన్నమైన పూర్తి వినోదాత్మక చిత్రాలతో దర్శకుడిగా తనదైన ముద్ర వేసుకున్న హసిత్ గోలి ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను హ్యాండిల్ చేస్తున్నారు. రవితేజ మాస్ క్రేజ్‌ను, శ్రీవిష్ణు సెటిల్డ్ కామెడీ టైమింగ్‌ను పర్ఫెక్ట్‌గా బ్యాలెన్స్ చేస్తూ ఆయన ఒక అద్భుతమైన స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను దిల్ రాజు తన 'శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.

**2027 సంక్రాంతి బరిలో నవ్వుల జాతర:**
ఈ భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని ఫ్యామిలీ ఆడియన్స్‌ను ప్రధానంగా టార్గెట్ చేస్తూ, 2027 సంక్రాంతి కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ పక్కా ప్లానింగ్‌తో ఉన్నారు. సంక్రాంతి సీజన్ అంటేనే ఫ్యామిలీస్ అన్నీ థియేటర్లకు క్యూ కడతాయి. అలాంటి టైమ్‌లో రవితేజ, శ్రీవిష్ణు కలిసి ఒకే ఫ్రేమ్‌లో కడుపుబ్బా నవ్వించడానికి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద నవ్వుల పండగ గ్యారెంటీ అనే చర్చ అప్పుడే మొదలైంది. మాళవిక మోహనన్ గ్లామర్ కూడా తోడవ్వడం ఈ పండుగ వినోదానికి మరింత ప్లస్ కానుంది.
రవితేజ, శ్రీవిష్ణు, హసిత్ గోలి, దిల్ రాజు.. ఇలా క్రేజీ టాలెంట్ అంతా ఒకే చోట చేరి సృష్టిస్తున్న ఈ సినిమా టాలీవుడ్‌లో సరికొత్త ట్రెండ్ సెట్ చేయబోతోంది. మాస్ మహారాజా పక్కన మాళవిక మోహనన్ కెమిస్ట్రీ ఎలా ఉండబోతోందో చూడాలనే కుతూహలం అందరిలోనూ ఉంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు మరియు హీరోయిన్ ఎంపికకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుంది. మరి 2027 సంక్రాంతి బరిలో రాబోతున్న ఈ 'వీరాధివీరులు' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డుల సంచలనం సృష్టిస్తారో చూడాలి.

# అన్ని విమర్శలకు రోహిత్ శర్మ సమాధానం ఇదే... పాక్ మాజీ క్రికెటర్ ప్రశంసలు

- ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ అద్భుతమని కమ్రాన్ అక్మల్ ప్రశంస
- తన భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు రోహిత్ బ్యాట్‌తోనే జవాబిచ్చాడని వ్యాఖ్య
- రోహిత్, కోహ్లీ ఎప్పుడు రిటైర్ అవ్వాలో వారే నిర్ణయించుకుంటారని పేర్కొన్న అక్మల్
- భారత ఓటమికి పేలవమైన బౌలింగే కారణమని విశ్లేషణ
- కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించకపోవడం జట్టుకు నష్టం చేసిందని అభిప్రాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో టీమిండియా ఓడినా, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ చేసిన సెంచరీపై పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ ప్రశంసల వర్షం కురిపించాడు. రోహిత్ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు, విమర్శలకు ఈ సెంచరీయే సరైన సమాధానమని అభిప్రాయపడ్డాడు. లార్డ్స్‌లో రోహిత్ (138) ఆడిన ఇన్నింగ్స్ ఒక "స్టేట్‌మెంట్ ఇన్నింగ్స్" అని, 50 ఓవర్ల ఫార్మాట్‌లో తానెందుకు అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడో మరోసారి నిరూపించుకున్నాడని అక్మల్ అన్నాడు."2027 ప్రపంచకప్ జట్టులో రోహిత్‌కు చోటు దక్కదంటూ వదంతులు వ్యాపించాయి. కానీ, ఈ రోజు తన బ్యాట్‌తోనే వాటన్నింటికీ రోహిత్ సమాధానం చెప్పాడు" అని అక్మల్ ఒక పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు. రోహిత్, విరాట్ కోహ్లీ లాంటి గొప్ప ఆటగాళ్లు ఎప్పుడు తప్పుకోవాలో వారే నిర్ణయించుకుంటారని, ఎవరూ వారిని బయటకు పంపలేరని స్పష్టం చేశాడు. భారత క్రికెట్ కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారిని ప్రదర్శన ఆధారంగా అంచనా వేయాలని సూచించాడు.దఅయితే, ఈ మ్యాచ్‌లో భారత ఓటమికి పేలవమైన బౌలింగే కారణమని అక్మల్ విశ్లేషించాడు. ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ వంటి బౌలర్లు భారీగా పరుగులు ఇవ్వడం, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను ఆడించకపోవడం జట్టును దెబ్బతీసిందని అన్నాడు. "ప్రధాన బౌలర్లే 70 నుంచి 100 పరుగులు ఇస్తే మ్యాచ్ గెలవడం కష్టం. కుల్‌దీప్ ఉండుంటే వికెట్లు తీసి ఫలితాన్ని మార్చేవాడేమో" అని అభిప్రాయపడ్డాడు.
ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 387/5 భారీ స్కోరు చేయగా, భారత్ 360/7 వద్ద పరిమితమై 27 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. దీంతో సిరీస్‌ను 2-1 తేడాతో ఇంగ్లండ్ కైవసం చేసుకుంది.

# ఓటమిని జీర్ణించుకోలేకపోయారా?.. అర్జెంటీనా ప్రవర్తన సిగ్గుచేటంటున్న ఫుట్‌బాల్ ప్రపంచం!

- ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్లో అర్జెంటీనాపై స్పెయిన్ విజయం
- ట్రోఫీ వేడుకలో స్పెయిన్‌ను అవమానించిన అర్జెంటీనా ఆటగాళ్లు
- ట్రోఫీ వేడుకకు వీపు చూపిన మెస్సీ సేన.. ఇది సిగ్గుచేటన్న విశ్లేషకులు
- గోల్డెన్ బాల్ అవార్డు సమయంలో మెస్సీ పేరుతో అభిమానుల నినాదాలు
- మ్యాచ్‌లో, ఆ తర్వాత ఇద్దరు అర్జెంటీనా ఆటగాళ్లకు రెడ్ కార్డులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్లో స్పెయిన్ చేతిలో ఓటమి పాలైన తర్వాత డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. నిన్న న్యూయార్క్ న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన హోరాహోరీ ఫైనల్లో స్పెయిన్ 1-0 తేడాతో అర్జెంటీనాను ఓడించి రెండోసారి విశ్వవిజేతగా నిలిచింది. అయితే, మ్యాచ్ అనంతరం జరిగిన పరిణామాలు ఫుట్‌బాల్ ప్రపంచంలో పెద్ద దుమారం రేపాయి. అర్జెంటీనా ఆటగాళ్లు, అభిమానుల ప్రవర్తన సంస్కారహీనంగా ఉందని, క్రీడాస్ఫూర్తికి మాయని మచ్చ తెచ్చిందని పలువురు విశ్లేషకులు మండిపడుతున్నారు.మ్యాచ్ ముగిసిన తర్వాత రన్నరప్ పతకాలు అందుకున్న అర్జెంటీనా ఆటగాళ్లు, కొత్త ఛాంపియన్లను అభినందించకుండా మైదానం నుంచి వెళ్లిపోయారు. స్పెయిన్ జట్టు ట్రోఫీని స్వీకరించేందుకు సిద్ధమవుతుండగా, లియోనెల్ మెస్సీ సహా అర్జెంటీనా ఆటగాళ్లందరూ మైదానంలో మరోవైపుకు వెళ్లి వీపు చూపిస్తూ నిలబడ్డారు. అంతకుముందు అర్జెంటీనా పతకాలు అందుకుంటున్నప్పుడు స్పెయిన్ ఆటగాళ్లు చప్పట్లతో అభినందనలు తెలిపినా, అర్జెంటీనా మాత్రం ఆ గౌరవాన్ని తిరిగి ఇవ్వలేదు. ఇది ఫుట్‌బాల్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది.ఇక, టోర్నమెంట్‌లో అత్యుత్తమ ఆటగాడిగా నిలిచిన స్పెయిన్ మిడ్‌ఫీల్డర్ రోడ్రి 'గోల్డెన్ బాల్' అవార్డు అందుకుంటున్నప్పుడు స్టేడియంలోని అర్జెంటీనా అభిమానులు 'మెస్సీ, మెస్సీ' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ పరిణామం అక్కడి వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఈ ఘటనలపై +శ్మీశ్రీ.ఎశీఎ కథనం ప్రకారం.. టాక్‌స్పోర్ట్ బ్రాడ్‌కాస్టర్ అడ్రియన్ దర్హమ్ తీవ్రంగా స్పందించారు. "వారిలో కనీస సంస్కారం లేదు. ఈ రోజు వారు సిగ్గుపడే రీతిలో ప్రవర్తించారు. ఫైనల్లో ఓటమిని వారు అంగీకరించలేకపోతున్నారు. అర్జెంటీనా జట్టు ఈ ఆటకు, ప్రపంచకప్‌కు పూర్తి అవమానం" అని ఆయన ఘాటుగా విమర్శించారు.
"ప్రపంచకప్ చరిత్రలోనే అత్యంత సులువైన గ్రూప్‌లో డ్రా పొంది, నాకౌట్ దశలో కష్టపడి గెలిచి, ఇక్కడికొచ్చి తమను తాము అవమానించుకున్నారు" అని దర్హమ్ వ్యాఖ్యానించారు. టోర్నీ ఆద్యంతం అర్జెంటీనాకు అనుకూలంగా అనేక నిర్ణయాలు వచ్చాయని ఆయన ఆరోపించారు.
నిజానికి ఫైనల్ ముగిసిన వెంటనే అర్జెంటీనా ఆటగాళ్లలో అసహనం కట్టలు తెంచుకుంది. దాంతో స్పెయిన్ ఆటగాళ్లపై దురుసుగా ప్రవర్తించారు. స్పెయిన్ ఆటగాళ్లతో గొడవకు దిగినందుకు లియాండ్రో పరేడెస్‌కు రెడ్ కార్డ్ చూపించారు. అంతకుముందు ఆట అదనపు సమయంలో ఎంజో ఫెర్నాండెజ్ కూడా రెండో ఎల్లో కార్డ్‌తో మైదానం వీడాడు. దీంతో ప్రపంచకప్ ఫైనల్లో రెడ్ కార్డ్ పొందిన ఆరో ఆటగాడిగా నిలిచాడు.
ఈ విజయంతో స్పెయిన్ రెండోసారి ప్రపంచకప్ గెలవడమే కాకుండా వరుసగా 38 మ్యాచ్‌లలో అపజయం ఎరుగని యూరోపియన్ జట్టుగా రికార్డు సృష్టించింది. అయితే, స్పెయిన్ చారిత్రక విజయం కంటే అర్జెంటీనా వివాదాస్పద ప్రవర్తనే ఎక్కువగా చర్చనీయాంశంగా మారింది.

# రూమర్స్ ఉంటనే మజా: రిటైర్మెంట్ పుకార్లపై తొలిసారి నోరువిప్పిన రోహిత్





**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూఢిల్లీ: క్రికెట్ మక్కాగా పేరొందిన ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో చారిత్రాత్మక సెంచరీతో విమర్శకుల నోర్లు మూయించిన టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ తొలిసారి తన రిటైర్మెంట్ పుకార్లపై స్పందించారు. ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్ ముగిసిన అనంతరం హిట్ మ్యాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇటువంటి రూమర్స్, విమర్శలు ఉంటేనే మజా ఉంటుందని అన్నారు. తనకు విమర్శలు కొత్తేమి కాదని.. తన సుదీర్ఘ కెరీర్?లో ఇటువంటి అటుపోట్లు ఎన్నో చూశానని అన్నారు. ఇటువంటి విమర్శలు, రూమర్స్ ఎన్ని వచ్చిన తాను పట్టించుకోనని.. తన దృష్టి మొత్తం కేవలం ఆటపైనే ఉంటుందని స్పష్టం చేశారు."నేను అరంగేట్రం చేసినప్పటి నుంచి నాపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. నేను జట్టులో ఉన్నంత కాలం ఆ విమర్శలు వస్తూనే ఉంటాయి. అది నాకు ముఖ్యం కాదు. మైదానంలో నేను ఏమి చేస్తాననేదే ముఖ్యం. జట్టు విజయంలో నా వంతు సహకారం అందించడానికి ప్రయత్నించాలనుకుంటున్నాను. నా దృష్టి అంతా దానిపైనే ఉంది. అయినా ఇలాంటి రూమర్స్, విమర్శలు లేకపోతే సరదా ఉండదు" అని రోహిత్ శర్మ పేర్కొన్నారు.

**విరాట్ తో బ్యాటింగ్ వేరే లెవల్:**
టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో తన స్నేహం, కలిసి బ్యాటింగ్ చేయడం గురించి రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కోహ్లీతో కలిసి బ్యాటింగ్ చేయడం చాలా సరదగా ఉంటుందన్నాడు. మేము ఒకరినొకరు బాగా అర్థం చేసుకుంటామని.. క్రీజులో ఆలోచనలను పంచుకుంటామని తెలిపారు. కెరీర్?లో కోహ్లీ, తాను ఎన్నో విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పామని చెప్పారు. లార్డ్స్ వన్డేలో మా ఇద్దరి పార్టనర్ షిప్ కూడా చాలా బాగుందన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com